సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం

ఆలేరు టౌన్ : మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఐలయ్య, వేదికపై కలెక్టర్ హనుమంతరావు

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు టౌన్/ గుండాల, ఏప్రిల్ 26 : రైతుల భూ సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు, గుండాల తాసీల్దార్ కార్యాలయాల ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన భూ భారతిపై అవగాహన సదస్సుల్లో ఆయన మాట్లాడారు. గతంలో ధరణిలో జరిగిన తప్పిదాలను సవరించడం కోసమే భూ భారతిని తెచ్చామన్నారు. ఈ సదస్సు ద్వారా రైతులకు అవగాహన కల్పించడంతోపాటు రైతుల సూచనలు కూడా తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ భూ భారతి ద్వారా అధికారం వికేంద్రీకరణ జరుగుతుందన్నారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి భూ భారతి చట్టం.. రైతుల చుట్టం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓ కృష్ణారెడ్డి, ఏసీపీ రమేశ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ డి.శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు లింగాల నర్సిరెడ్డి, మదార్ గౌడ్, ప్రత్యేకాధికారులు గోపాల్, పద్మావతి, తాసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీడీఓ దేవేందర్, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

గుండాలలో ప్రొటోకాల్ ఉల్లంఘన

గుండాలలో నిర్వహించిన సదస్సులో ప్రొటోకాల్ ఉల్లంఘన జరిగిందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎండీ.ఖలీల్ అన్నారు. వేదికపైకి ఆర్డీఓ కృష్ణారెడ్డి స్వయంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఇతర నాయకులను ఆహ్వానించడం విడ్డూరంగా ఉందన్నారు. సదస్సును పార్టీ సమావేశంలా జరుపుతున్నారని విమర్శించారు.

భూ భారతి చట్టంతో తీరనున్న రెవెన్యూ సమస్యలు

- ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

బీబీనగర్, ఏప్రిల్ 26 : భూ భారతి చట్టంతో రైతుల రెవెన్యూ సమస్యలు తీరనున్నాయని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు అన్నారు. తాసీల్దార్ కార్యాలయం ఆవరణలో శనివారం భూ భారతి చట్టంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతుకూ ఆధార్ కార్డు వలే భూధార్ కార్డు ప్రభుత్వం అందిస్తుందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకునే ముందు భూ రక్షణ కోసం ప్రభుత్వం సర్వే నెంబర్ తోపాటు హద్దులతో రూపొందించిన మ్యాప్‌ను పాస్ బుక్‌లో ఉంచనున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, భూముల సర్వే ఇకపై సులభతరం అవుతుందన్నారు. భూ భారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓ కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణగౌడ్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌చార్జి తాసీల్దార్ భగత్, నాయకులు నారాయణరెడ్డి, పింగళ్‌రెడ్డి, శ్యామ్‌గౌడ్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పశువులకు వస్తున్న వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- పశుసంవర్ధక శాఖ రిటైర్డ్ డైరెక్టర్ తిరుపతయ్య

సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

నీలగిరి, ఏప్రిల్26 : మారుతున్న కాలానికి అనుగుణంగా పశువుల్లో వస్తున్న వింత రోగాలపై వైద్యులు అప్రమత్తంగా ఉండాలని, వాటిపై పెంపకందారులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ రిటైర్డ్ డైరెక్టర్ డాక్టర్ వై.తిరుపతయ్య సూచించారు. శనివారం ప్రపంచ పశువైద్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని ఉదయాదిత్యభవన్‌లో పశువైద్యులకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఆయన మాట్లాడారు. మూగజీవాలకు వస్తున్న రోగాలు పట్ల వైద్యులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం పశువైద్యం, పశువుల్లో వ్యాధుల నివారణ, జూనోటిక్ వ్యాధుల నివారణపై పలు సూచనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. కార్యక్రమానికి జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ జీవీ రమేశ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీజీఓ జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్, మత్స్యశాఖ అధికారి ఎం.చరిత, రిటైర్డ్ జేడీలు డాక్టర్ సీహెచ్ రమేశ్, డాక్టర్ టి.నర్సింహులు, వెంకటనాయుడు, ఏ.యాదగిరి. పశుసంవర్ధక శాఖ ఏడీఏలు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు, సహాయక, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి

- జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి నర్సిరెడ్డి

అధికారిని సన్మానిస్తున్న పీఈటీలు

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 26: హ్యాండ్ బాల్ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు పేరు తేవాలని జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి కె. నర్సిరెడ్డి అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో శనివారం నిర్వహించిన సీనియర్ మహిళల హ్యాండ్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో హ్యాండ్‌బాల్ క్రీడ ఆదరణ పొందుతుందన్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుల్లయ్య మాట్లాడుతూ హ్యాండ్ బాల్ సీనియర్ మహిళ జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 28 నుంచి 30 వరకు ఆసిఫాబాద్ జిల్లాలోని మందమర్రిలో జరిగే 54వ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ నెల 24 నుంచి 26 వరకు హనుమకొండ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ టాలెంట్ హంట్‌లో పాల్గొన్న జిల్లా సబ్ జూనియర్ బాలికల జట్టు 4వ స్థానం పొందింది. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు జిల్లా అధికారి మెరిట్ సర్టిఫికెట్లు అందించారు. పీఈటీలు కవిత, చైతన్య కుమార్, పద్మిని, రామాంజనేయులు, మహేశ్, నరేశ్ పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మునుగోడు, ఏప్రిల్ 25 : మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ హైస్కూల్లో 2007-2008 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన ఉప్యాధాయులను ఘనంగా సన్మాంచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాదగోని భిక్షంగౌడ్, కొంపల్లి చంద్రమౌలి, బొడ్డుపల్లి స్వామి, లూథర్‌రాజు, రషీద్, పూర్వ విద్యార్థులు రేవల్లి ప్రవీణ్, యాట తేజ, ఉప్పల అభిలాశ్, ప్రేమకుమార్, బేరి లింగస్వామి, సుమన్, మహేశ్, మమత, కీర్తి, నవ్య, హరిత, కల్పన పాల్గొన్నారు,

రేపటి నుంచి టేబుల్ టెన్నిస్ శిక్షణ శిబిరం

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 26 : జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న టెబుల్ టెన్నిస్ శిక్షణ శిబిరం ఈ నెల 28న స్థానిక ఇండోర్ స్టేడియంలో ప్రారంభమవుతుందని అసోసియేషన్ ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు సెల్ : 9885731269, 9440647626 నంబర్లను సంప్రదించాలని కోరారు.

చౌటుప్పల్ : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు నిరంజన్‌గౌడ్



బొమ్మలరామారం : పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్

కుంభమేళాను తలపించనున్న రజతోత్సవ సభ

- బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య



యాదగిరిగుట్ట : మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటయ్య

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 26 : బీఆర్ఎస్ రజతోత్సవ సభ కుంభమేళాను తలపించేలా విజయవంతం కావడం ఖాయమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య అన్నారు. సభకు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. యాదగిరిగుట్టలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల స్పందన చూస్తుంటే నియోజకవర్గం నుంచి 20వేల మంది హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలన అద్భుతంగా సాగిందని, 16 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందని పేర్కొన్నారు. వరంగల్ సభ దేశానికే ఒక దిక్సూచి కాబోతుందని అన్నారు. సమావేశంలో నాయకులు మిట్ట వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్, మహేశ్, రాజేశ్ యాదవ్ పాల్గొన్నారు.

సభను సక్సెస్ చేయాలి

ఆలేరు రూరల్ : బీఆర్ఎస్ రజతోత్సవ సభను సక్సెస్ చేయాలని ఆ పార్టీ మండల సెక్రటరీ జనరల్ రచ్చ రాంనర్సయ్య పిలుపునిచ్చారు. మండలంలోని శారాజీపేటలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ సారథ్యంలో ఏర్పడిన బీఆర్ఎస్ పార్టీ 24ఏండ్లల్లో ఎన్నో పోరాటాలు చేసి విజయాలను సాధించిందన్నారు. గాంధేయ మార్గంలో ఉద్యమం చేసి రాష్ట్ర ఏర్పాటు కలను సాకారం చేశారన్నారు. నాయకులు కంతి మహేందర్, మొరిగాడి అశోక్ పాల్గొన్నారు.

వేలాదిగా తరలి రావాలి

ఆత్మకూరు(ఎం) : బీఆర్ఎస్ సభకు వేలాదిగా తరలి రావాలని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్ అన్నారు. మండలంలోని సర్వేపల్లిలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి బహిరంగ సభకు తరలి రావాలన్నారు. సభకు వెళ్లేముందు గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి జాతరలా తరలి రావాలని కోరారు. సమావేశంలో మాజీ సర్పంచులు ఎల్లయ్య, వెంకటేశం, యాదగిరి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్, రాములు, నర్సింహ, మల్లేశ్ పాల్గొన్నారు.

అధిక సంఖ్యలో హాజరు కావాలి

బొమ్మలరామారం : బీఆర్ఎస్ సభకు కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు పోలగాని వెంకటేశ్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో పార్టీ మండల ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజలను అధిక సంఖ్యలో తరలించాలన్నారు. పీఏసీఎస్ చైర్మన్ గూదె బాలనర్సయ్య, నాయకులు శ్రీధర్, గణేశ్, బాల్ సింగ్, వెంకటేశ్, నవీన్‌గౌడ్, ఉపేందర్, వెంకటేశం, భరత్ పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

భూదాన్ పోచంపల్లి : వరంగల్ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశ్ కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో శనివారం తిరిగి సభకు కార్యకర్తలను, ప్రజలను సమాయత్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ పార్టీగా ఆవిర్భవించిన బీఆర్ఎస్ రాజకీయ పార్టీగా రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందన్నారు. కేసీఆర్ సభకు ప్రతి ఊరు నుంచి దండులా కదలి రావాలని కోరారు. సభకు వచ్చేవారు ఎండలు ఎక్కువగా ఉన్నందున తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వారి వెంట పీఏసీఎస్ చైర్మన్ కందాల భూపాల్‌రెడ్డి, నాయకులు బాతుక లింగస్వామి, బాలనర్సింహ, లక్ష్మణ్ గౌడ్, మల్లేశ్‌గౌడ్, శ్రవణ్ ఉన్నారు.

పెద్ద సంఖ్యలో తరలి రావాలి

చౌటుప్పల్ : బీఆర్ఎస్ సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు గిర్కటి నిరంజన్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పండుగ వాతావరణంలో బీఆర్ఎస్ జెండాలు ఎగురవేసి సభకు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, నాయకులు పెద్దిటి బుచ్చిరెడ్డి, బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, ఊడుగు మల్లేశం గౌడ్, తాడూరి పరమేశ్, బాలరాజు, గోవర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, యోగానందం, మల్లేశ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

భారీ జన సమీకరణ చేస్తాం

భువనగిరి కలెక్టరేట్ : బీఆర్ఎస్ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలివస్తున్నారని ఆ పార్టీ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఉద్యమ పార్టీగా ప్రస్తానం మొదలుపెట్టి దేశ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగి తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. కేసీఆర్ సభకు ప్రతి ఊరు నుంచి దండులా తరలి వస్తారని తెలిపారు. గ్రామగ్రామాన పండుగ వాతావరణంలో గులాబీ జెండాలను ఎగురవేసి బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.

ఆత్మకూరు(ఎం) సర్వేపల్లిలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దశరథగౌడ్

వరంగల్‌సభకు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే సునీత

వరంగల్‌లో సభ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే సునీత

ఆలేరు టౌన్, ఏప్రిల్ 26 : వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రాంగణాన్ని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సభ ద్వారా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోస పడుతున్నారని, ప్రజలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని తెలిపారు. సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఆమె వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ ఎంపీపీ కాసగల్ల అనసూయ, నాయకులు ఉన్నారు.

రజతోత్సవ వాహనాల స్టిక్కర్ ఆవిష్కరణ

రజతోత్సవ సభ వాహన స్టిక్కర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 26 : బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావం సందర్భంగా బీఆర్ఎస్వీ నియోజకవర్గ కన్వీనర్ ఒగ్గు శ్రీశైలం రూపొందించిన వాహన స్టిక్కర్లను యాదగిరిగుట్ట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరంగల్‌లోని ఎల్కతుర్తిలో ఆదివారం జరిగే రజతోత్సవ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నాయకులు సందీప్, సాగర్, వంశీ, కళ్యాణ్, సంజయ్, సన్నీ పాల్గొన్నారు.

తైక్వాండోతో శారీరక ధృఢత్వం : ఏసీపీ

కోచ్‌లను అభినందిస్తున్న ఏసీపీ కె.రాహుల్‌రెడ్డి

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 26 : తైక్వాండోతో శారీరక ధృఢత్వం, క్రమశిక్షణ పెరుగుతుందని ఏసీపీ కె.రాహుల్ రెడ్డి అన్నారు. తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మే 19నుంచి 21 వరకు గద్వాల జిల్లా బృందావన్ గార్డెన్స్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు రిఫరీ సెమినార్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో తైక్వాండో అసోసియేషన్ జిల్లా సెక్రటరీ కొండ్రెడ్డి శ్రీకాంత్, జిల్లా కోచ్ ఓరుగంటి రవికుమార్, కోచ్‌లు సాదు బీవీకే సువాస్ జాతీయ స్థాయి తైక్వాండో న్యాయ నిర్ణేతలుగా గుర్తింపు పొందారు. వారిని పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో శనివారం అభినందించారు.

భూ భారతి చట్టంతో రైతులకు మేలు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

కనగల్‌లో భూ భారతి చట్టంపై అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, వేదికపై కూర్చున్న కాంగ్రెస్ నాయకులు పక్కన నిల్చున్న తాసీల్దార్ పద్మ

గుర్రంపోడ్/పెద్దఅడిశర్లపల్లి/నల్లగొండ సిటీ, ఏప్రిల్ 26: భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం గుర్రంపోడ్, పీఏపల్లి, గుడిపల్లి, కనగల్ మండలాల్లో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ఈ చట్టం ద్వారా రికార్డుల సవరణతో పాటు, రికార్డుల నిర్వహణ, భద్రపరచడం ప్రతి సంవత్సరం రికార్డులను ప్రదర్శించే వేసులు బాటు ఉందన్నారు. రైతులు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల ఇబ్బందులను తీర్చాలనే ఆలోచనతోనే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకు వచ్చిందన్నారు. ఈ చట్టంపై ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, తాసీల్దార్ ఫరీదుద్దిన్, ఎంపీడీఓ మంజుల, పీఏపల్లిలో అడిషనల్ ఎస్పీ మౌనిక, ఆర్డీఓ రమణారెడ్డి, మండల ప్రత్యేకాధికారి నాగమల్లేశ్వర్, తాసీల్దార్లు శ్రీనివాస్, మధుహాసిని , కనగల్‌లో ఆర్డీఓ అశోక్‌రెడ్డి, తాసీల్దార్ పద్మ, ఎంపీఓ సుమలత అధికారులు పాల్గొనన్నారు.

తాసీల్దార్‌కు దొరుకని సీటు

నల్లగొండ సిటీ : భూభారతి చట్టంపై కనగల్ మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్డీఓ అశోక్‌రెడ్డితో పాటు అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అయితే వేదికపై కలెక్టర్, ఆర్డీఓతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ కూర్చొవడంతో తాసీల్దార్ పద్మ కూర్చోవడానికి సీటు కూడా దొరకలేదు. దాంతో చేసేది లేక ఆమె స్టేజీ పక్కన నిలబడాల్సి వచ్చింది. సదస్సుకు వచ్చిన రైతులు ఇది అవగాహన సదస్సా, లేక పార్టీ ప్రచార సదస్సా అని చర్చించుకున్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి : తాసీల్దార్

చందంపేట, ఏప్రిల్ 26 : రాబోయే మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని తాసీల్దార్ గోవర్ధన్‌రెడ్డి ఆదేశించారు. మండలంలోని గుంటిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్లు, రైతులకు కల్పిస్తున్న వసతులపై ఆరా తీశారు. ఆయన వెంట ఏఈఓ హుమేరా, కంప్యూటర్ ఆపరేటర్ అనీల్ ఉన్నారు.

ఆర్థిక సాయం

శాలిగౌరారం, ఏప్రిల్ 26 : మండలంలోని అడ్లూర్ గ్రామానికి చెందిన నిమ్మన గోటి సతీశ్, చింతల లింగమ్మ ఇటీవల మృతి చెందారు. చైత్ర ఫౌండేషన్ చైర్మన్, మండలంలోని ఇటుకులపహాడ్ గ్రామానికి చెందిన యంగలి రామకృష్ణగౌడ్ శనివారం మృతుల కుటుంబాలను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కట్టా వెంకట్‌రెడ్డి, ఎమ్మార్పీస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్, మాజీ సర్పంచ్ బోడ నర్సయ్య, దొనకొండ అంజయ్య ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కట్టంగూర్, ఏప్రిల్ 26 : కట్టంగూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 6.30 నుంచి 9 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. కట్టంగూర్, మల్లారం, బొల్లేపల్లి , దుగినవెల్లి, ముత్యాలమ్మగూడెం గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

మావోయిస్టులతో ప్రభుత్వాలు చర్చలు జరుపాలి

- మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

నిరసన ప్రదర్శనలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, ఏప్రిల్ 26: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులపై కాల్పులు విరమించి చర్చలు జరపాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. శనివారం మిర్యాలగూడ ప్రజా సంఘాల ఐక్యవేదిక, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం కర్రెగుట్టపై డీఆర్జీ, సీఆర్పీఎఫ్, బస్తర్‌ఫైటర్స్ బలగాలను పంపించి అమాయకులైన ఆదివాసీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మధ్యభారతంలో అమాయకులైన వందలాది మంది ఆదివాసీలను కేంద్ర బలగాలు చంపాయన్నారు. మావోయిస్ట్ పార్టీ కాల్పులు విరమించి చర్చలకు సిద్ధమైనందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంబటి నాగయ్య, వేనేపల్లి పాండురంగారావు, సీహెచ్.సుధాకర్‌రెడ్డి, రామయ్య, ప్రభాకర్, మౌజంహుస్సేన్, కిరణ్మయి, జ్వాలా భిక్షమయ్య పాల్గొన్నారు.

ఏఎమ్మార్పీ లింక్ కాల్వలో పడి బాలుడి మృతి

పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 26 : మండలంలోని దుగ్యాల గ్రామ సమీపంలోని ఏఎమ్మార్పీ లింక్ కెనాల్‌లో శనివారం బాలుడు పడి మృతి చెందాడు. గ్రామానికి చెందిన మట్టిపల్లి ముత్యాలు, ముత్యాలమ్మ కుమారుడు శివతేజ(8) స్నేహితులతో కలిసి గ్రామ సమీంలో ఆడుకుంటున్నాడు. నీరు తాగేందుకు కాల్వలోకి దిగిన శివతేజ అదుపు తప్పి కాల్వలో పడి నీటి ప్రవాహానికి గల్లంతయ్యాడు. స్థానికులు కాల్వలో వేతకగా కొద్ది దూరంలో బాలుడి మృతదేహం లభించింది. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఉపాధిహామీ పనుల్లో అవినీతికి పాల్పడితే చర్యలు : ఏపీడీ

పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 26 : మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకంలో సిబ్బంది అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని ఏపీడీ నవీన్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలో 14 విడుత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు రూ.8.20 కోట్ల విలువైన పనులు చేపట్టగా